విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 13, ఏప్రిల్ 2024 | 4పేజీలు

ఓటు నమోదుకు రెండు రోజులే గడువు

విశాలాంధ్ర – కొండాపురం:: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నెల్లూరు జిల్లాలో నెల్లూరు పార్లమెంటుతో పాటు 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ఓటేసి నచ్చిన నాయకుడిని ఎన్నుకోవాలంటే ఓటరు జాబితాలో తప్పక పేరు ఉండాలి. అది ఉందో లేదో చూసుకోండి. లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోండి. లేదంటే మళ్లీ ఐదేళ్ల వరకు చట్టసభల ఎన్నికల్లో ఓటేసే వీలు ఉండదు. జిల్లాలో ఇప్పటివరకు 20,44,815 మంది ఓటర్లు ఉన్నారు. ఈనెల 14వ తేదీ వరకు ఓటు నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఏప్రిల్ 1వ తేదీ నాటికి18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఓటు చేజార్చుకుంటే ప్రజాస్వామ్యంలో వజ్రాయుధాన్ని కోల్పోయినట్లే. ఒక్క ఓటు తేడాతో గెలుపోటములు తారుమారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో యువత అత్యంత కీలకం. ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు వీలుంది. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలంటే నేరుగా బూత్ స్థాయి అధికారులకు ఫారం -6 అందజేయాలి. ప్రతి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం లోనూ సంప్రదించవచ్చు.

50 వేల ఓట్లమెజారిటీతో గెలుస్తా:కాకాణి

విశాలాంధ్ర–ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో వరుసగా మూడవసారి ప్రత్యర్థి పై 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తానని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎన్నికల ప్రచారం లో భాగంగా మండలంలోని పిడత పోలూరు, మునునూరు వారి పాలెం పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తాను చేసిన అభివృద్ధి ,సంక్షేమం చూసి ఓటు వేయాలని ఆయన కోరారు. కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మూడు కోట్ల రూపాయలతో నిత్యవసర వస్తువులను ప్రజలకు పంపిణీ చేశానని, ప్రత్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజలు కష్టంలో ఉంటే ఏకంగా రాష్ట్రాన్ని వదిలి హైదరాబాదులో నివాసం ఉన్నాడని అలాంటి వ్యక్తి తనపై మూడవ పర్యం పోటీ చేస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో తనకు సర్వేపల్లి నియోజకవర్గం ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. అలాగే మునునూరువారిపాలెం ఉన్నత పాఠశాలను అధికారంలోకి రాగానే జూనియర్ కళాశాలగా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత తనకే దక్కిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, సర్పంచ్ రాజకుమారి, నాయకులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, మునుకూరు జనార్దన్ రెడ్డి, అనిల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నెల్లూరు శివప్రసాద్, మేకల రమణయ్య, కోటారెడ్డి, దువ్వూరు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పీడు పెంచిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర –జలదంకి: ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో స్పీడు పెంచడమే కాక, పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని పలువురు నేతలను కలుస్తూ, అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న నాయకులను కలుస్తూ తనదైన శైలిలో అహర్నిశలు పనిచేస్తున్నారు. అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల వైఎస్ఆర్సిపి లో చేరిన విషయం విధితమే. జలదంకి మండలంలోని చామదల, కొత్తపాలెం, సోమవరప్పాడు తదితర పంచాయతీలలో విష్ణువర్ధన్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఒకప్పటి అల్లూరు నియోజకవర్గంలో ఈ పంచాయతీలన్నీ ఉండేవి. ఈ క్రమంలో అక్కడి నాయకులు ప్రజలతో కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డికి మంచి సంబంధాలు ఉండేవి. ఇప్పటికీ ఆ సంబంధాలు అలాగే కొనసాగుతున్నాయి. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం విష్ణువర్ధన్ రెడ్డి నివా సానికి జలదంకి మండల నేతలతో కలిసి వెళ్లారు. బుచ్చిరెడ్డిపాలెం లోని ధనుంజయ స్వగృహానికి వెళ్లిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషి చేయాల్సిందిగా అభ్యర్థించారు. జలదంకి జడ్పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ ఇటీవల ప్రమాద వశాత్తూ జారిపడి, కాలికి ఆపరేషన్ చేయించుకొని నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాలలో మేకపాటి వెంట మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ దొంతి రెడ్డి జయసింహారెడ్డి, కృష్ణాపాడు నాయకులు వాసిపల్లి పద్మనాభ రెడ్డి, అన్నా రెడ్డి చంద్రారెడ్డి,దేవరపల్లి రఘురామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, యువ నేత

తెలుగుదేశంకు జై కొట్టిన వాలంటీర్లు

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : జిల్లాలో సంచలనం నమోదైంది. వాలంటీర్లు కూడా తెలుగుదేశంపార్టీకి జై కొట్టడం జిల్లా రాజకీయాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. కోవూరు నియోజకవర్గానికి చెందినదాదాపు40 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఐదు వేల జీతంలో బండి నెట్టుకొస్తున్న వాలంటీర్లు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో పనిచేసేందుకు సిద్ధం అయ్యారు. ఈ సందర్భంగానెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ,ప్రశాంతిరెడ్డిగార్ల ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.వారికి వేమిరెడ్డి దంపతులు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి టీడీపీలో చేరడం రాష్ట్రంలోనే తొలిసారనిఅన్నారు. ఇంకా అనేకమంది వాలంటీర్లు విముక్తి కోసం వేచి ఉన్నారని, వారంతా టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో వాలంటీర్లతో వైసీపీ నాయకులు బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారన్నారు. కానీ వీరు స్వచ్ఛందంగా వచ్చి టీడీపీలో చేరారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు సీఎం అయిన వెంటనే వాలంటీర్లకు 10 వేల జీతం ఇస్తారని అన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు.

ఆపద్బాంధవులు ఆర్ఎంపీ డాక్టర్లు: .విజయసాయిరెడ్డి

మద్దతు ఇచ్చి గెలిపించండి అండగా ఉండి సేవ చేస్తాం- ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర– కందుకూరు రూరల్: స్థానిక కనిగిరి రోడ్ లోని విజయ్ గాయత్రి కళ్యాణమండపం లో జరిగిన ఆర్ఎంపీలు పిఎంపీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర చికిత్స అందాలంటే గ్రామీణ ప్రాంతాల్లో గాని పట్టణ వెనకబడిన ప్రాంతాల్లో గాని ఆపద్బాంధవుల గా ఉండి సేవ చేస్తున్నవారు ఆర్ఎంపీలు పిఎంపీలని అని అన్నారు. మీసేవ నిష్పక్షపాతమైనదని సేవతా మూర్తి మదర్ థెరీసా స్ఫూర్తిగా అంకితభావంతో పని చేస్తున్నారు ఆర్ఎంపీలు వైద్యం అందిస్తు పేద ప్రజలకు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ప్రాణాప్రాయ స్థితిలో ప్రథమ చికిత్స అందిస్తున్న ఆర్ఎంపీలను పీఎంపీలను అభినందిస్తున్నానని తెలిపారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక డాక్టర్ గా మానవతా దృక్పథంతో మీ సేవలను గుర్తించి మీకు మంచి చేయాలని సంకల్పంతో వైద్య రంగానికి సంబం ధించిన 104, 108 అంబులెన్సులో మీ సేవలను వినియోగించు కొనుటకు చెప్పిన మాట ప్రకారం సంబంధిత మంత్రితోటి ఉన్నతాధికారుల తోటి మాట్లాడి సమస్య పరిష్కా రానికి ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కందుకూరు నియోజకవర్గం వైఎస ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ డబ్బుతో పని లేకుండా సేవే పరమావధిగా పనిచేస్తున్న మీరంతా మాకు మద్దతు ఇచ్చి గెలిపిస్తే మీకు అండగా ఉండి మేము సేవ చేయడానికి సిద్ధం గా ఉన్నామని ఈ సంద ర్భంగా తెలియజేశారు. ఆత్మీయ సమావేశానికి వల్లూరి కోటే శ్వర రావు అధ్యక్షత వహించగా గౌరవ అధ్యక్షులు వై లక్ష్మీనా రాయణ, కందుకూరు నియోజకవర్గ అధ్యక్షులు సూరపోగు సహజా నందం, చింతలపూడి సుధాకర్, కొచ్చర్ల చిరంజీవి , మహి ళా ప్రతిని ధులు బిరుదుల సంధ్యారాణి, భారతి నియోజకవర్గ స్థాయి లోని ఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి డాక్టర్లు పాల్గొని నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి ఒడ్డికి, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌కి సంపూర్ణ మద్దతు తెలియజేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తల అభిమానులు కూడా పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ పార్కులో టిడిపి నాయకుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు:నెల్లూరు నగరంలోనిచిల్డ్రన్పార్కులోనెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ,నెల్లూరు పార్లమెంట్ టీడీపీఅభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీపీఆర్, నారాయణలు పార్క్ లో పర్యటిస్తూజిమ్ చేసిషటిల్ ఆడి వాకర్స్ తోకాసేపు సరదాగా గడిపారు. ఈ క్రమంలో వాకర్స్ వారి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానేచిల్డ్రన్స్ పార్క్ లో నెలకొని ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించి ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వాకర్స్‌కి వారు హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో మీ అందరి సహకారం మాకు ఎంతో అవసరమనిప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తుకి ఓటేసినన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిం చాలని వాకర్స్ ని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు నెల్లూరులోని చిల్డ్రన్స్ లో పర్యటిస్తూ వాకర్స్ అందరిని కలుసుకొని అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుక ీవేయాలని నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా ఆశీర్వదించాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల్లూరులోని పార్క్ లన్నింటిని అభివృద్ధిచేసి వాటన్నింటికి కార్పొరేషన్ కింద ఓ బడ్జెట్ కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా చిల్డ్రన్స్ పార్క్ లోని కరాటే స్థలాన్ని డెవలప్ చేస్తానన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా నారాయణ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నారాయణ అధికారంలోకి రాగానే నెల్లూరు రూపురేఖలన్నీ మారుతాయని అందుకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీఇచ్చారు.(రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటేసిఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని వాకర్స్ ని వేమిరెడ్డి కోరారు.

20వరకు అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర –నెల్లూరు: ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు మర్రిపాడు అగ్నిమాపక కేంద్రం ఎస్ఐ. వి. జాషువా తెలిపారు. శుక్రవారం అగ్నిమాపక కేంద్రంలో ఎస్ఐ జాషువా మాట్లాడుతూ అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలకు సంబంధించి సిబ్బంది కి సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 14 నుంచి మండలంలోని కొన్ని ప్రదేశాలలో ప్రజలకు అగ్నిమాపక పై అవగాహన కల్పిస్తున్నట్టు, రోజురోజుకు పెరుగుతున్న ఎండ వేడిమి నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పొగాకు బ్యార్నీలు, గడ్డివాములు అగ్నిప్రమాలకు గురవుతుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇంటి సమీపంలో కాకుండా దూరంగా ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోచేరిన 300 కుటుంబాలు

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 300కుటుంబాలు ఇటీవల సోమిరెడ్డి సమక్షంలో చేరినట్లుగా ప్రకటించిన వారితో పాటు తెలుగుదేశం పార్టీలో దశాబ్దాలుగా పనిచేస్తున్న వారు కూడా తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం అన్న మంత్రి కాకాణి తెలుగుదేశంపార్టీ వారుతాము చేసిన అభివృద్ధినిచెప్పుకోలేక మమ్ములను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీ వారు మాకు ఫ్రీ పబ్లిసిటీ అందించడం మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ప్రజలందరూ విమర్శలను అర్థం చేసుకుని ఎవరు అభివృద్ధి చేశారో చర్చించి, అభివృద్ధి చేసినవైకాపాకు అండగా నిలవాలని. అభివృద్ధిని విస్మరించి విమర్శలకు పరిమితం అవుతున్న సోమిరెడ్డిని సాగనంపాలని నిర్ణయం తీసుకున్నారు. ధాన్యం దళారులు, వ్యాపారులదగ్గర 50 కోట్లరూపాయలు సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు రాజగోపాల్ రెడ్డి ముడుపులు కొట్టేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా ద్రోహం చేశారని, మంత్రి కాకాణి ,ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర కన్నా 30% అధికంగా అందించడంతో కాకాణికి జై కొడుతున్న రైతాంగం సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో 50 వేల పైచిలుకు భారీ మెజారిటీతో విజయంసాధించడమే లక్ష్యంగాపనిచేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుకూరును నెల్లూరులో కలిపిన నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలి: ఇంటూరి

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: ప్రకాశం జిల్లాలో ఉన్న కందుకూరు నియోజక వర్గాన్ని వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న నెల్లూరు జిల్లాలో కలపడం వెనక ఆంతర్యం ఏమిటో వైయస్సార్సీపి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి. విజయసాయిరెడ్డి నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని నియోజకవర్గ టిడిపి, బిజెపి,జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో ఆయన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాన్ని నెల్లూరులో కలిపి కందుకూర్ లో ఏ విధంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కందుకూరు ప్రజలను మోసం చేసిందే కాక మళ్లీ మళ్లీ మాటలు చెప్పి మరోసారి మోసం చేయాలని చూస్తే నియోజకవర్గ ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లాలో ఉండాల్సిన రామాయపట్నం పోర్టు ప్రస్తుతం నెల్లూరు జిల్లాకు వెళ్లిపోయిందని దీనివల్ల నియోజకవర్గ ప్రజలు ఉపాధిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలు వాస్తవాలను గమనించి వైయస్సార్సీపీకి ఓటు వేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే వారికి అవకాశం కల్పించాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ దివి శివరాం మాకు పెద్దదిక్కు...

మాజీ శాసనసభ్యులు, పెద్దలు డాక్టర్ దివి శివరాం తో 20 ఏళ్లుగా నాకు అనుబంధం ఉందని ఆయన అంటే నాకు చాలా గౌరవం అని నాగేశ్వరరావు తెలియజేశారు. నియోజకవర్గ అభ్యర్థిగా ఇన్చార్జి పదవి రావడంలో గాని, ప్రస్తుతం నన్ను పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంలో గాని ఆయన పాత్ర ఎంతో కీలకమని అన్నారు. శివరాం విషయంలో జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దని, ఆయన వ్యక్తిగత కారణాలతోనే దూరంగా ఉంటున్నారు తప్ప మరొకటి కాదని తెలియజేశారు. శివరాం సూచనలు, సలహాలతోనే రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్తానని నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో దామ మల్లేశ్వరరావు, కందుకూరు మండల అధ్యక్షులు నార్ని రోశయ్య బీసీ నాయకులు చిలకపాటి మధు గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

జనసేన శ్రేణుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర –లింగసముద్రం: పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళే జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనలు మేరకు కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు ఇనకొల్లు శ్రీనివాసులు లింగసముద్రం మండలం అన్నెబోయిన పల్లిలో స్థానిక జనసేన నాయకులు తోట వేణు పర్యవేక్షణలో స్థానిక జనసేన శ్రేణులు మరియు టీడీపీ శ్రేణులతో ఆత్మీయ కలయిక చేయడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయం మేరకు జనసేన శ్రేణులు మరియు టీడీపీ శ్రేణులు మంచి కోఆర్డినేషన్ తో చక్కని పోల్ మేనేజ్మెంట్ తో వ్యవహరించాలి అన్నారు. గ్రామాల్లో ఎక్కడా కూడా వైకాపా దుష్ప్రచారాలకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలి అన్నారు. నియోజకవర్గ జనసేన నాయకులు భాస్కర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు అనే సదుద్దేశంతో పవన్ కళ్యాణ్ గారు జనసేన టీడీపీ బీజేపీ కూటమి ఏర్పాటుకు అన్ని రకాలుగా తగ్గించుకొని హెచ్చించబడిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ గారు. ఇవాళ రాష్ట్రంలో కేవలం అప్పులు తో సంక్షేమ పథకాలు కొనసాగించి గొప్పలు చెప్పుకొంటున్న ఘనత వైకాపా పార్టీది అని భాస్కర్ రావు ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారం విషయం లో ఏమాత్రం చొరవ చూపకుండా కేవలం బటన్ నొక్కడం లోనే పాలన కొనసాగించిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్ రెడ్డి అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అంతేకాకుండా తానే సంక్షేమ పథకాలు కొనసాగించడం లో ఆద్యుడు అయినట్లు కూటమి ప్రజా ప్రభుత్వం వస్తే పథకాలు నిలిచిపోతాయి అని దుష్ప్రచారం చేయడం వైకాపా దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఏదిఏమైనా గ్రామాల్లో ప్రజలలో జనసేన తరపున చైతన్యం తెచ్చి రాబోయే ఎన్నికల తరుణంలో ఉమ్మడి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గారిని పొత్తు ధర్మం ప్రకారం సంపూర్ణ మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పై కార్యక్రమం లో జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు లింగసముద్రం మండల అధ్యక్షుడు అంగులూరి నరసింహం మూలగిరి శ్రీనివాస్ ఉన్నం వెంకటేశ్వరరావు సన్నిశెట్టి గిరి కొనికి రాజేష్ మద్దెల సాయి దీపక్ అన్నంగి చలపతి బింకం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళే జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనలు మేరకు కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు ఇనకొల్లు శ్రీనివాసులు లింగసముద్రం మండలం అన్నెబోయిన పల్లిలో స్థానిక జనసేన నాయకులు తోట వేణు పర్యవేక్షణలో స్థానిక జనసేన శ్రేణులు మరియు టీడీపీ శ్రేణులతో ఆత్మీయ కలయిక చేయడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయం మేరకు జనసేన శ్రేణులు మరియు టీడీపీ శ్రేణులు మంచి కోఆర్డినేషన్ తో చక్కని పోల్ మేనేజ్మెంట్ తో వ్యవహరించాలి అన్నారు. గ్రామాల్లో ఎక్కడా కూడా వైకాపా దుష్ప్రచారాలకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలి అన్నారు. నియోజకవర్గ జనసేన నాయకులు భాస్కర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు అనే సదుద్దేశంతో పవన్ కళ్యాణ్ గారు జనసేన టీడీపీ బీజేపీ కూటమి ఏర్పాటుకు అన్ని రకాలుగా తగ్గించుకొని హెచ్చించబడిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ గారు. ఇవాళ రాష్ట్రంలో కేవలం అప్పులు తో సంక్షేమ పథకాలు కొనసాగించి గొప్పలు చెప్పుకొంటున్న ఘనత వైకాపా పార్టీది అని భాస్కర్ రావు ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారం విషయం లో ఏమాత్రం చొరవ చూపకుండా కేవలం బటన్ నొక్కడం లోనే పాలన కొనసాగించిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్ రెడ్డి అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అంతేకాకుండా తానే సంక్షేమ పథకాలు కొనసాగించడం లో ఆద్యుడు అయినట్లు కూటమి ప్రజా ప్రభుత్వం వస్తే పథకాలు నిలిచిపోతాయి అని దుష్ప్రచారం చేయడం వైకాపా దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఏదిఏమైనా గ్రామాల్లో ప్రజలలో జనసేన తరపున చైతన్యం తెచ్చి రాబోయే ఎన్నికల తరుణంలో ఉమ్మడి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు గారిని పొత్తు ధర్మం ప్రకారం సంపూర్ణ మద్దతు తెలిపి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పై కార్యక్రమం లో జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు లింగసముద్రం మండల అధ్యక్షుడు అంగులూరి నరసింహం మూలగిరి శ్రీనివాస్ ఉన్నం వెంకటేశ్వరరావు సన్నిశెట్టి గిరి కొనికి రాజేష్ మద్దెల సాయి దీపక్ అన్నంగి చలపతి బింకం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బుడ్డి డ్రైన్ తో తగ్గిన రైతు కష్టాలు

విశాలాంధ్ర–ముత్తుకూరు: నెల్లూరు రూరల్ మండలం నుండి ముత్తుకూరు మండలం బ్రహ్మదేవుని మీదుగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తవ్వించిన బుడ్డి డ్రైన్ వల్ల నాటి నుండి నేటి వరకు భారీ వర్షాలకు రైతులు వేసిన పంటలు దెబ్బ తినడం లేదని దాంతో రైతులు ఆనందంగా ఉన్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు శృతి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీలోని గిరిజన కాలనీ, కోమటి గుంట, గోవిందరెడ్డి పాలెం గ్రామాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన కాలనీలో తనను ఆప్యాయతగా ఆహ్వానించారని ఆమె తెలిపారు. అలాగే కంటైనర్ టెర్మినల్ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి టోల్గేట్ కారణంగా చెన్నైకి తరలిపోయిందని ఆమె తెలిపారు. దీంతో పదివేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోయిందన్నారు. విద్యుత్ చార్జర్ 9సార్లు పెంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచిందని అన్నారు. అలాగే చెత్తకు కూడా పన్ను వేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని ఆమె గుర్తు చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో మహిళలు కుటుంబాన్ని నెట్టుకు రావడం ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నేల మల్లికార్జున యాదవ్, నాయకులు మునిరెడ్డి, అక్కయ్య గారి ఏడుకొండలు, కొత్తపల్లి రమేష్, భాస్కర్ రెడ్డి, సతీష్ నాయుడు, అలిముత్తు, దీనయ్య, ఆలూరు విష్ణువర్ధన్ రావు, ప ల్లాల కృష్ణయ్య, నాటారినాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర –మర్రిపాడు.. మండలంలో పలు పంచాయతీ లోని వాలంటీర్లు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారు. శుక్రవారం ఎంపీడీఓ మనోహర్ రాజ్, చిన్నమాచనూరు పంచాయతీ సెక్రటరీ కేశవ్ కుమారి కి మర్రిపాడు, అల్లంపాడు, చిలకపాడు, బీమవరం, చిన్నమాచనూరు గ్రామానికి చెందిన 21 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాన్ని అందజేశారు. రాజీనామా చేసిన 21 మంది వాలంటీర్లు విధులకు ఎటువంటి సంబంధం లేదని మీకు ఇచ్చిన మొబైల్, డివైజర్స్ లు సబ్మిట్ చేయాలని ఎంపీడీఓ మనోహర్ రాజ్ వాలంటీర్లను కోరారు. రాజీనామా విషయంలో ఎటువంటి రాజకీయ ఒత్తుడులు లేవని వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు వాలంటీర్లు చెప్పారు.

స్థలం ఆక్రమణపై అధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు

విశాలాంధ్ర–ఉదయగిరి: మండల పరిధి లోని గంగుల వారి అయ్యవారి పల్లె గ్రామానికి చెందిన గ్రామ నత్తం భూమిని అదే గ్రామానికి చెందినదాసినేని సుబ్బరాయుడు, దాసినేని వెంకట రమణయ్య ఆక్రమించి నిర్మాణం చేపడుతు న్నారని శుక్రవారం గ్రామస్తులు అధికారు లకు ఫిర్యాదు చేశారు. పంచాయతీకి సంబంధించిన స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని గ్రామంలో తొందర్లో జరగబోయే సీతారా ముల స్వామి కళ్యాణ ఉత్సవంలో భాగంగా ఊరేగింపు రథం తిరిగేందుకు కానీ ఇతర వాహనాలు తిరిగిందుకు కానీ అవకాశం లేకుండా పోయిందని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని మండల స్థాయి అధికారులు జోక్యం చేసుకొని గ్రామానికి సంబంధించిన స్థలంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు.

ఆర్యవైశ్యులకు అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పిస్తాం: విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: వాసవి నగర్ కాలనీలో ఈరోజు వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి, కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ఎన్నికల ప్రచారం జరిగింది ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రజా పరిపాలనలో అన్ని వర్గాలకు సముచితస్థానం ఉంటుందని ముఖ్యంగా ఆర్యవైశ్యుల అభివృద్ధికి సహకరిస్తామని కందుకూరు పట్టణం అభివృద్ధితో పాటు శాంతి భద్రతలను పరిరక్షించే బాధ్యత మాదేనని భరోసా కల్పిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బుర్రా మధుసూదన్ యాదవ్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే నెల్లూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న నన్ను కూడా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తునన్నారు. అదే సందర్భంలో బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జగనన్న కు సన్నిహితుడు మన పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించటం మనకి అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని నిధులు సమకూర్చటంలో, పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో, నియోజకవర్గ సాగు, తాగునీటి సమస్య పరిష్కరించడంలో విజయ్ అన్న సంపూర్ణ తోడ్పాటు ఉంటుందని అందుకే విజయన్నకు మన నియోజకవర్గము నుంచి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జేసిఎస్ కోఆర్డినేటర్ ముప్పు వరపు కిషోర్, వైఎస్ఆర్సిపి నాయకులు మురారి శెట్టి శ్రీకాంత్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, కందగడ్డ వెంకటేశ్వర్లు, వేముల రాము, తాతా సంపత్, మురళీ, అప్పల మధు,నాగసూరి శ్రీనివాసులు, జాజుల కోటేశ్వరరావు, గణేశం గంగిరెడ్డి, తోకల కొండయ్య, రావులకొల్లు బ్రహ్మానందం, రేణమాల అయ్యన్న, ఎర్రమాల నాగభూషణం, ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తప్పనిసరిగా వాటర్ బెల్ మ్రోగించాలి

విశాలాంధ్ర-ఉదయగిరి: పాఠశాలలలో ప్రతిరోజు తప్పని సరిగా మూడుసార్లు వాటర్ బెల్ మోగించాలని మండల విద్యాధికారి(1) షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రభుత్వ నిబంధన మేరకు ప్రతిరోజు ప్రతి పాఠశాలలో మూడు సార్లు వాటర్ బెల్ మోగించి విద్యార్థులచే మంచినీరు తాగించే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని ఒంటిపూట బడుల దృష్ట్యా ప్రతి విద్యార్థి ఎండలో తిరగకుండా ఇంటిలోనే ఉండాలని విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేసి మధ్యాహ్నం భోజనమును పరిశీలిస్తూ ప్రతిరోజు మెనూ ప్రకారం తయారు చేయాలని విద్యార్థులను తమ పిల్లలుగా భావించి ప్రతిరోజు రుచి శుచి కరముగా భోజనము తయారు చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. నాడు నేడు పనులను పరిశీలిస్తూ నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ముఖ్యంగా సాధారణ ఎన్నికల నేపథ్యంలో పాఠశాలల్లో ఉన్న ప్రతి పోలింగ్ స్టేషన్స్ నందు ఎలక్ట్రిఫికేషన్, ఫ్యాన్స్, ట్యూబ్ లైట్స్ మరియు తలుపులు కిటికీలు ఏ విధమైన మరమ్మతుల్లేకుండా సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు ప్రతి అంగన్వాడి కేంద్రంలోని ఐదేళ్లు నిండిన విద్యార్థులను తప్పని సరిగా ఒకటవ తరగతి చేరే విధంగా అంగన్వాడి సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాలంటీన జ్యోతి అంగన్వాడి కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

వింజమూరులో టిడిపి సమావేశం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : వింజమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి వింజమూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మండలంలోని గ్రామాలు వారీగా పార్టీ పరిస్థితి గురించి సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. బిజెపి, జనసేన మద్దతుతో నెల్లూరు పార్లమెంట్‌కు తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేసిన కాకర్ల సురేష్ విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాల ప్రచారం

విశాలాంధ్ర- కొండాపురం: కొండా పురం మండలం ఆది మూర్తి పురం గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలు ప్రచారహెూరు. మండల మాజీ తెలుగుయువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తరుపున కాకర్ల సురేష్ని ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అయితే నారాయణ, మాజీ సర్పంచ్ ఏడు కొండలు, పోలినేని మాల్యాద్రి, పాటిబండ్ల వేణు, తలపనేని నరసప నాయుడు, ఒంగోలు శేషగిరి, కొల్లా రామకృష్ణ ఐతా వెంకటేశ్వర్లు, అశోక్, రాయిపాటి బ్రమ్మానందం మంచాల మన్మధ, మంచాల వెంగల రావు భారీ స్థాయిలో యువత, కార్యకర్తలు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలిపారు.

మేకపాటి విజయ సంకల్పయాత్ర

విశాలాంధ్ర:- కొండాపురం: మండ లంలోని ససత్యవోలు పంచాయతీ పరిధిలో ఉన్న లింగన్నపాలెం సత్య వోలు పార్లపల్లి గ్రామాలలో సర్పంచ్ పరుచూరి మాల్యాద్రి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త రాజగోపాల్ రెడ్డికి గ్రామ ప్రజలు పూల వర్షం కురిపిస్తూ టపకాయల మోతతో విజయ సంకల్ప యాత్ర సాగింది. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను ఎంపిగా విజయసాయి రెడ్డిని ఆశీర్వదించమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కర్తం శ్రీనివాసరెడ్డి వైసీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర వైసిపి నాయకులు బొడ్డు మాధవరావు శేషగిరివైసిపి నాయకులు దాసరి వెంకటేశ్వర్లు వేణుగోపాల్ రెడ్డి మాజీ మండల కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్ ఎంపీటీసీ బంక మాల్యాద్రి ఎడ్లపల్లి వెంకట రమణయ్య వెంకటసుబ్బయ్య సర్పంచ్ పరుచూరి మాల్యాద్రి కమాలకర్ తదితరులు ఉన్నారు

ప్యాకేజీ రాజకీయాలు మానుకో: పాపకన్ను

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యం లో వైఎస్ఆర్ సిపి ప్రముఖులు వ్యవసాయ మార్కెటింగ్ మాజీ చైర్మన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి శుక్రవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాప కన్ను మాట్లాడుతు వైఎస్ఆర్ సిపి బహిష్కృత ఎంఎల్ఏ ఆనం రామనారాయణ రెడ్డి ఇకనైనా నీచ రాజకీయాలు మానుకోవాలని, ప్యాకేజీలు తీసుకోని పార్టీలు మారె వ్యక్తివి నీవని, గురువారం నెల్లూరులో జరిగిన ప్రెస్ మీట్‌లో అన్నారు. ప్రెస్‌మీట్‌లో రాపూరు మండల వైసిపి అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి,జెసి ఎస్ ఇంచార్జీ దందొలులక్ష్మీ నారాయణరెడ్డి,సునీల్ రెడ్డి,మండల వైస్ ఎం పిపి పోలంరెడ్డి పెంచలరెడ్డి,మండల నాయకులు దుగ్గిరెడ్డి నారసింహారెడ్డి, బొడ్డు మధుసూద న్ రెడ్డి,కలపాటీ మధుసూధన్ రెడ్డి, తానం చర్ల కోటీశ్వరరెడ్డి,రాష్ట్ర ఎస్టీ, ఎస్ సి,బి సి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఆరిఫా,ఎంపిటిసి ఈగ బుజ్జి రెడ్డి,సత్తుపెంచలయ్య,అబ్దుల్‌గని,క్రిష్ణారెడ్డి నాయకులు, పాల్గోన్నారు.

ఏపీ మోడల్ స్కూల్ టాపర్స్ వీరే

విశాలాంధ్ర -కొండాపురం :: శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో కొండాపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నరసాపురం నందీశ్వరి ఎంపీసీ విభాగంలో 889 మార్కులు సాధించింది. బైపీసీ విభాగంలో రజిత 750 మార్కులు పొందింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సంగీత 380 మార్కులు, బైపిసి విభాగంలో భాగ్యశ్రీ 358 మార్కులు, సీఈసీ విభాగంలో స్వర్ణలత 363 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపల్, బోధన సిబ్బంది అభినందించారు.

మండలంలో 87 మంది వాలంటీర్లు రాజీనామా:ఎంపిడిఓ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని గ్రామం సచివాలయ వాలంటీర్లు 87 మంది రాజీనామాలు చేశారని రాపూరు మండలాభివృద్ధి అధికారి గంగయ్య తెలియజెసారు. ఈ సందర్భంగా గంగయ్య మా ట్లాడుతు రాపూరు మండలం లో గ్రామ సచివాలయలలో 287 మంది వాలంటీర్లు వున్నారని శుక్రవారం 87 మంది వాలంటీర్లు రాజీనామా చెసి రాజీనామా పత్రాలు అందజెసారని, నియమించడం,తొలగించడం ఎం పిడిఓ ఆమోదించ వచ్చునని తెలియజేశారు. వీరితో పాటు రాపూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి, ఇ న్చార్జి పంచాయతీ విస్తరణాధికారు శ్రీనివాసులు పాల్గొన్నారు.

9వ వార్డులో జై భారత్ నేషనల్ పార్టీ ప్రచారం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మున్సిపాలిటీ రెవిన్యూ కాలనీ, ఆదిఆంధ్ర కాలనీ, ప్రకాశం కాలనీలో జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్ ఎల్ ఏ అభ్యర్థి పొడపాటి శివకుమార్(చక్రి) ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎందరో జేడి లక్ష్మి నారాయణ అభిమానులు 9వ వార్డులో పార్టీ మేనిఫెస్టోలోని అంశాలు చదివి మార్పు కోసం కృషి చేస్తా అని తెలియజేశారు. మెరుగైన విద్య, వైద్య, ఉపాధి రంగాల ప్రోత్సాహంతోనే నియోజకవర్గ దేశ అభివృద్ధి సాధ్యమని పొడపాటి శివకుమార్(చక్రి) వివరించారు. విద్యావంతుడైన యువతగా తాను తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడతానని ప్రజలు భావించి తనకు సహకరిస్తామని చెప్పడం జరిగింది.

మస్తాన్‌పై తెదేపా నాయకుల జులుం

విశాలాంధ్ర-ఉదయగిరి: దుత్తలూరు మండల పరిధిలోని నర్రవాడ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ పై తెలుగుదేశం పార్టీ నాయకులు జులుం చేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది వివరాల మేరకు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ పై కొందరు తెలుగుదేశం పార్టీకి చెందినవారు దురుసుగా జులుం చేస్తుంటే అదే గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరువీధి చెన్నకేశవులు ఏమిటని తెదేపా నాయకులు ప్రశ్నించగా మద్యం మత్తులో ఉన్న వీరు చెన్నకేసులపై దాడికి తెగబడ్డారు. నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి దాడి విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చెన్నకేశవల్లి పరామర్శించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు అనంతరం మాట్లాడుతూ పద్ధతిగా నియోజకవర్గంలో ఎవరు రాజకీయాలు వారు చేసుకుంటే బాగుంటుందని హితవు పలికారు. నియోజవర్గంలో 40 సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్నామని మంచి వాతావరణంలో ఎన్నికలు చేసే మా తప్ప ఇతర మార్గాల్లో రాజకీయాలు చేయలేదని అన్నారు. జాగ్రత్తగా నియోజకవర్గంలో రాజకీయాలు చేసుకోవాలని లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు బుద్ధి చెప్తారని మేకపాటి హెచ్చరించారు

సాగరంలో వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు

విశాలాంధ్ర-అనంత సాగరం: మండలకేంద్రంలో వాలంటీర్లు శుక్రవారం మూకుమ్మడి రాజీనామాలకు చేశారు. పెన్షన్ల పంపిణికి ఈసీ దూరంపెట్టడంతో మనస్థాపానికి లోనై రాజీనామా పత్రాలను మండల ఆధికారులకు అందజేశామని పత్రికా విలేఖరులకు తెలిపారు .సీఎం జగన్ కోసం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇక నేరుగా పాల్గొని గెలుపుకై కష్టపడతామన్నారు.

వాలంటీరు రాజీనామా

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని కొండాయపాలెం సచివాలయం పరిధిలో గల వాలంటీర్లు శుక్రవారం ముకుమ్మడిగా రాజీనామాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సేవ దృక్పథంతో ప్రజలకు అందచేస్తున్నామని అలాంటి పరిస్థితి లేకపోవడం వల్లనే ఈ పనికి రాజీనామా చేసామని తెలిపారు. రాజీనామా పత్రాలను ఈఓ పిఆర్‌డి ఎన్ మల్లికార్జున కు పంచాయతీ కార్యదర్శి నాగుర్ బి సమక్షంలో అందజేశారు.

తెదేపా తీర్థం పుచ్చుకున్న శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-ఉదయగిరి: వింజమూరు మండల పరిధిలోని బొమ్మ రాజు చెరువులోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బయ్యపురెడ్డి రవిశంకర్ రెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి కాకర్ల వెంకట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ సభ్యులు గురజాల వెంకటరమణయ్య పాములపాటి మాల్యాద్రి కే శ్రీనివాసులు నాయుడు ఉన్నారు.

విజయకేతనం ఎగురవేసిన డాక్టర్ కిషోర్ రత్నం విద్యార్థులు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : స్థాపించిన మొదటి సంవత్సరంలోనే డా కిషోర్స్ రత్నం జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఫలితాల్లో విజయదుందుభి మోగించారు. వివరణాత్మకమైన సమగ్రబోధన, చక్కటి విద్యా విధానాలు, వినూత్నమైన కార్యాచరణతో జూనియర్ ఇంటర్ విద్యార్థులు అద్వితీయమైన విజయాన్ని సాధించారు. బై.పి.సి విభాగంలో సి. హెచ్. జాహ్నవి 436/440 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. యమ్.పి.సి విభాగంలో జీ. మునిసాయి రేవంత్ 463/470 అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొన్నారు. యమ్.పి.సి విభాగంలో 450 మార్కులకు పైగా 17 మంది విద్యార్థులు, బై.పి.సి విభాగంలో 415 మార్కులకు పైగా 9 మంది విద్యార్థులు అత్యుత్తమమైన మార్కులతో సాటిలేని విజయాన్ని సాధించారు. రత్నం విద్యాసంస్థల డైరెక్టర్లు డా కృష్ణ కిషోర్గారు, వాసంతి కిషోర్, రోషిణి, అద్భుతమైన విజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా కిషోర్స్ రత్నం విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ స్థాపించిన సంవత్సరంలోనే డా. కిషోర్స్ రత్నంకాలేజీ విద్యార్థులు అసాధారణమైన విజయాన్ని సాధించడం ఎంతో గర్వకారణమని, ఈ విజయానికి కారణం కె.వి. రత్నం ఆశీస్సులు, డా. కృష్ణకిషోర్ అద్భుతమైన ప్రణాళిక, కాలేజీ అధ్యాపక సిబ్బంది, విద్యార్థుల సమిష్టికృషి అని తెలియజేశారు. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యధిక మార్కులు సాధించడమనేది అత్యంత ఆనందదాయకమని వివరించారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోజు మార్గారు, అకడమిక్ అడ్వైజర్ నరసయ్య నాయుడుగారు అధ్యాపకబృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 85శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర- మనుబోలు : మనుబోలు జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు శుక్రవారం వెలువాడడంతో మనుబోలు మండలంలో 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ 66 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 56 మంది పాసయ్యారు. ఎంపీసీ విజయ సంవత్సరంలో బోలా శ్రావ్య 977 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. బైపీసీలు నీలిమ ఎనిమిది వందల తొంబై మూడు మార్కులు సాధించి టాపర్గా నిలిచింది. అదేవిధంగా సిఇసిలో 784 మార్కులు సాధించి సుమలత టాపర్గా నిలిచింది. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 55 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 35 మంది విద్యార్థులు పాసై 66% ఉత్తీర్ణత సాధించినట్లు కాలేజ్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఎంపీసీలో టాపర్ గా ప్రవల్లిక నిలిచింది ఏ విధంగా జాహ్నవి బైపీసీలో టాపర్గా నిలిచింది సిసి లో టాపర్గా మస్తాన్ ఉంచారు. మండల వ్యాప్తంగా విద్యా కుసుమం బోలా శ్రావ్యకు అభినందనలు తెలిపారు.

ఆలోచన లేని నాయకులు మనకు అవసరమా?

- కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : ప్రజలకు ఏది ఉపయోగమో? ఏది కాదో? ఆలోచన చేయలేని నాయకులు మనకు అవసరమా? అని కావలి టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కావలి పట్టణంలోని 38వ వార్డు వైకుంఠపురంలో దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పూలవర్షం, బాణాసంచా పేలుస్తూ వార్డు నాయకులు, ప్రజలు ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణంలో అత్యధిక నష్టం జరిగిన ప్రాంతం వైకుంఠపురం అని అన్నారు. 12ఏళ్లుగా బ్రిడ్జి లేక ఈ ప్రాంతం వాసులు నరకం అనుభవిస్తున్నారన్నారు. అనపగుంట నీళ్లు ఇళ్లలో చేరి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షం వచ్చినప్పుడు వైకుంఠపురం జలమయం అవుతున్నా పాలకులకు పట్టడం లేదని, నీటి కోసం డ్రమ్ములు పెట్టుకొని ఎదురు చూసే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సహజ వనరులు, ప్రభుత్వ ఆస్తులు దోచుకునే ఎమ్మెల్యే మనకు అవసరమా? అని ప్రశ్నించారు. ఆలోచన లేని నాయకులతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. వైసీపీ కి ఓటేసి మరోసారి మోసపోవద్దని కోరారు. సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.4000 ఇవ్వడం జరుగుతుందని, స్కూల్ కు వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, 18 ఏళ్ళు నిండిన ఆడ బిడ్డలకు నెలకు 1500 ఇవ్వడం, రైతులకు సంవత్సరానికి రూ.20000 అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. సైకిల్ గుర్తు పై ఓటేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్దే మా బలం:మేకపాటి

విశాలాంధ్ర-అనంతసాగరం: స్థానిక మండల కేంద్రంలో వైసీపీ నాయకులు సడ్డా రవీంద్రారెడ్డి స్వగృహంలో శుక్రవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే విక్రంరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు.రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి జగనన్న సారధ్యంలో నియోజకవర్గాన్ని పూర్తిగా అభివృద్ధి వైపు నడిపిస్తానని పేర్కొన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేయాలనిపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఆదాలకు మద్దతుగా సన్నపరెడ్డి ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా నెల్లూరు నగర వైసీపీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని 26వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని డ్రైవర్స్ కాలనీ బిట్-1, బిట్-2 ప్రాంతాలలో నగర పార్టీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల్ రెడ్డి 26వ డివిజన్ ఇన్చార్జులు పుల్లూరు చంద్రమౌళి, షేక్ బాబు, 27వ డివిజన్ ఇంచార్జి సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులతో కలిసి త్వరలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి,నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డిగార్ల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, షేక్ కరిముల్లా,ఎస్ సత్యం,గంగిరెడ్డి, సురేంద్రబాబు,ఏ పెంచలయ్య,గౌస్, రియాజ్, రహీం,స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులుపాల్గొన్నారు.

పన్ను రాయితీని సద్వినియోగం చేసుకోండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని భవన యజమానులు అందరికీ తెలియ జేయడం ఏమనగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నురెండవ వాయిదాల మొత్తమును తేది.30.04.2024 లోగా ఒక్కసారిగా చెల్లించిన వారికి 5 శాతము రిబేటు పొందే అవకాశాన్ని ప్రభుత్వం వారు కల్పించినారు. కావున నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం వారు ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్లు ప్రభుత్వ సెలవు దినములలో కూడా యధావిధిగా పనిచేయబడునని తెలియజేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని భవన యజమానులు సదరు అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని నగరాభివృద్ధికి తోడ్పడవల సినదిగా కోరడమైనది.

ఇంటర్ ఫలితాల్లో ప్రగతి విద్యార్థుల హవా

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉదయగిరి లోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. జూనియర్ ఇంటర్ బైపీసీలో కే ధనలక్ష్మి 440 మార్కులకు గాను 431, ఎంపీసీలో కే యోగేశ్వర్ రెడ్డి470 మార్కులకు గాను 452, షేక్ రహమతుల్లా 447, మసీర 442, మహమ్మద్ జుబేర్ 439, జహీర్436,కనీఫా 421, షీరిన్ 419, నాజీరా416,నిహారిక 414, హసీబా402మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో జాహ్నవి957, మసీహ 950, రోషన్ 923, సుప్రియ 918, ఖాన్సా 908, బైపీసీ విభాగంలో మేఘన 955, హబీబా 938, ఖలీల్ 931, సునీల్ 935, సమ్రిన్ 921 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను ఆయన అభినందించారు. అలాగే కళాశాల అధ్యాపక బృందాన్ని కూడా ఆయన అభినందిస్తూ ఎంతో క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అందించడమే తమ కళాశాల లక్ష్యంగా తెలిపారు.

నాన్నను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-ముత్తుకూరు: తన తండ్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతి అవ్వ, తాతలు, పెద్దలు, మహిళలు ఆశీర్వదించి ఓట్లు వేసి మూడవ పర్యాయం సర్వేపల్లి శాసన సభ్యులుగా గెలుపొందించాలని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత ఓటర్లను కోరారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముత్తుకూరు పంచాయతీ బలిజ పాలెం, చలివేంద్రం గ్రామాలలో ఆమె ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్వేపల్లి నియోజకవర్గం రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేనివిధంగా మౌలిక వసతులతో పాటు సంక్షేమాన్ని కూడా పూర్తిస్థాయిలో చేసిన వ్యక్తి తన తండ్రి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అని ఆమె ఓటర్లకు తెలిపారు.